# పి. వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము

పరిపాలనా కార్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాద్ – **500 030**

## మార్గదర్శక  సూత్రాలు

**2022-2023**

## పశుసంవర్ధక మరియు మత్స్య శాస్త్ర పాలిటెక్నిక్

## డిప్లొమా ప్రవేశము (2 సం॥లు)

# ఉపోద్ఘాతం

పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము, పశువైద్య మరియు తదనుబంధ విషయాలలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చుచున్నది. గ్రామ సీమలలో నివసించే యువకులు వారు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతో, వారు కాలేజీలలో చేరి డిగ్రీలు చదువలేరనే ఉద్దేశంతో వారికి పశుపోషణ, మత్స్య పరిశ్రమలలో శిక్షణ నివ్వడానికిగాను పాలిటెక్నిక్ లను ఏర్పాటు చేసారు. అంతేకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పశుపోషణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయడానికి మంచి ఉద్యోగుస్తుల అవసరం ఎంతైన ఉంది. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని 2005-06 సంవత్సరంలో మహబూబ్ నగర్ లోని మహబూబ్ నగర్ పశుపోషణ పరిశోధన స్థానములో ను మరియు కరీంనగర్ జిల్లా యందు కరీంనగర్ లో పశుసంవర్ధక పాలిటెక్నిక్ లు ప్రారంభించబడినవి. తరువాత 2007-08 విద్యా సంవత్సరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట నందు పశుసంవర్ధక పాలిటెక్నిక్ ప్రారంభించబడినది. మళ్ళీ 2010-11 విద్యాసంవత్సరములో వరంగల్ జిల్లాలోని మామునూరు నందు పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించబడినది.

### 1. ఎంత మందిని చేర్చుకుంటారు

ఈ సంవత్సరము మహబూబ్ నగర్, కరీంనగర్, సిద్దిపేట పశుసంవర్ధన పాలిటెక్నిక్ లలో 30 మంది చొప్పున మరియు మామునూర్ పశుసంవర్ధక పాలిటెక్నిక్ లలో 20 మంది, భావదేవరపలి మత్స్య పాలిటెక్నిక్ నందు 11 మందిని చేర్చుకుంటారు (ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని కృష్ణా జిల్లాలో ఉన్నది). రెండు కోర్సులకు కలిపి ఒకే ఫారం నింపితే చాలు. ప్రాధాన్యత క్రమం తెలపాలి. పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలో అదనంగా ఏ రిజర్వేషన్ లేని ఆర్థికంగా బలహీన వర్గం వారికీ 10% సీట్లు కేటాయించబడినవి.

### 2. అర్హత

అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పౌరులు అయి ఉండాలి. పదవ తరగతి లేదా దానికి సమానమైన పరీక్షల్లో ఉతీర్ణులై తెలంగాణ పాలీసెట్ 2022 (MBiPC) లో ర్యాంకు పొంది ఉండాలి. తెలంగాణ రాష్ట్రంలో కనీసం నాలుగు సంవత్సరములు గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చెయ్యాలి. దీనికి గాను దరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం నెం. A ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవీకరించాలి. ఫారం నెం. A పూర్తి చేయని దరఖాస్తును లెక్కలోనికి తీసుకోరు. దరఖాస్తుదారుడు రెండు లేదా ఎక్కువ పాఠశాలలో చదివిన యెడల, ప్రతి పాఠశాలకు ఒక ఫారం నెం. A జతపరచవలెను. పదవ తరగతి కంపార్ట్ మెంట్ లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

### 3. ఎంపిక విధానం

- తెలంగాణ పాలీసెట్ 2022 ర్యాంకు మరియు రిజర్వేషన్ ఆధారముగ అభ్యర్థులను ఎంపిక చేయబడును.

**4. వయస్సు**

పాలిటెక్నిక్ కోర్సులో చేరబోవు అభ్యర్థి 31-08-2022 తేదికి 15-22 సంవత్సరముల మధ్య వయస్కుడై ఉండాలి. (31-08-2000 తరువాత మరియు 01-09-2007 లోపు జన్మించినవారై ఉండాలి)

**5. రిజర్వేషన్ పద్ధతి**

a) వెనుకబడిన తరగతుల (బి.సి) వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా రేజర్వేషను చేయటం జరిగింది.

| | | |
|---|---|---|
| వర్గము - ఎ | - | 7 శాతము |
| వర్గము - బి | - | 10 శాతము |
| వర్గము - సి | - | 1 శాతము |
| వర్గము - డి | - | 7 శాతము |
| వర్గము - ఇ | - | 4 శాతము |

b) షెడ్యూలు కులముల (SC) అభ్యర్థులకు 15 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి.

c) షెడ్యూలు తెగల (ST) వారికి 6 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి.

d) స్త్రీలకు 33 1/3 (33.33) శాతం సీట్లు రిజర్వు చేయబడినవి.

e) ఆర్ధికంగా బలహీన వర్గం వారికి 10 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి (SC, ST మరియు BC కులముల అభ్యర్థులకు వర్తించదు).

f) స్వాభావికమైన అంగవైకల్యము (Physically Challenged) కల వారికి కేటాయించబడిన సీట్లు – 3 శాతం.

g) ఎక్స్ సర్వీస్ మెన్, డిఫెన్సు వ్యక్తులతో పాటు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు, వారి తల్లి తండ్రులు తెలంగాణ రాష్ట్రంలో 5 సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు - 2 శాతము .

h) నేషనల్ కాడేట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) - 1 శాతము.

i) క్రీడలు - 0 .5 శాతము.

**6.** స్వాభావికమైన అంగవైకల్యముకల (Physically Challenged) వారికి OC, BC, SC, ST కేటగిరిలకు కలిపి 3% సీట్లు కేటాయించబడినవి. ఇవి ఈ క్రింది విధంగా రొటేషన్ పద్ధతిన కేటాయించబడును.

1) 1% చూపు మందగించిన వారికి (Visually Handicapped)

2) 1% వినికిడి మందగించిన వారికి (Hearing impaired)

3) 1% కుంటి మొదలగు అంగవైకల్యము కల వారికి (Orthopaedically Handicapped)

**నోట్** 1. పై రేజర్వేషన్లు ఈ క్రింది విధంగా రొటేషన్ పద్ధతిలో అమలు చేయబడును.

ఎ) చూపు మందగించిన అభ్యర్థులు లేనిచో, ఆ ఖాళీని వినికిడి మందగించిన అభ్యర్థి చేత (Hearing impaired) భర్తీ చేస్తారు.

బి) వినికిడి మందగించిన అభ్యర్థులు లేనిచో, ఆ ఖాళీని కుంటి మొదలగు అంగవైకల్యము (Orthopaedically Handicapped) కల వారితో భర్తీ చేస్తారు.

**నోట్** 2. ఒకవేళ స్వాభావికమైన అంగవైకల్యముకలవారు (Physically Challenged) ఏ కేటగిరీలో నైనా లేనిచో, ఆ ఖాళీని ఇతరులకు కేటాయిస్తారు.

**నోట్** 3. ఈ క్రింద ఇచ్చిన లోపములున్న అభ్యర్థులు ఈ రేజర్వేషన్లకు అర్హులు కారు.

1. మానసిక వికలాంగులు (Mentally retarded)
2. గ్రుడ్డివారు (Blindness)
3. మూగ, చెవుడు వారు (Deaf and Dumb)
4. గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండము, కాలేయ వ్యాధులతో దీర్ఘకాలముగా బాధపడువారు.
5. కండర వ్యాధిగ్రస్తులు (Muscular Dystrophy)

**నోట్** 4. a. స్వాభావికమైన అంగవైకల్యముగల అభ్యర్థులు సర్టిఫికెట్ ను 15-02-1992 వ తేది నాటి G.O.Ms.No.109, ఉమెన్స్ డెవలప్ మెంట్, చైల్డ్ వెల్ఫేర్, లేబరు (WM Desk) డిపార్ట్ మెంట్ ప్రకారం ప్రకటితమైన రాష్ట్ర లేక జిల్లా మెడికల్ బోర్డుల నుండి తీసుకున్నది మాత్రమే అంగీకరించబడును. స్వాభావికమైన అంగవైకల్యముగల అభ్యర్థులు కొత్త (Latest) సర్టిఫికెట్ జతపరచవలెను.

b. అంగవైకల్యము 50% కంటె అధికముగా ఉన్న అభ్యర్థులకు అర్హత లేదు.

**నోట్** 5. ఏదైన కోర్సును అభ్యర్థులు చదవగలరా లేదా అని పరీక్ష చేయుటకు విశ్వవిద్యాలయమునకు సంబంధించిన ఆఫీసర్లు, ఇతర మెడికల్ ఆఫీసర్లతో ఒక కమిటిని వేయుటకు విశ్వవిద్యాలయమునకు అధికారము ఉన్నది.

**నోట్** 6. ఏదైన ఒకే లోపమునకు సంబంధించిన వారు ఎక్కువ మంది ఉన్నట్లయితే వారి ఎంపిక TS POLYCET – 2022 ర్యాంకును బట్టి ఉంటుంది.

**నోట్** 7. ఎక్స్ సర్వీస్ మెన్, డిఫెన్సు వ్యక్తులతో పాటు బోర్డరు సెక్యూరిటీ ఫోర్సు, కేంద్రీయ రిజర్వుడు పోలీస్ దళంలో పనిచేయు ఉద్యోగుల పిల్లల ఎంపిక.

**ప్రాధాన్యత 1:** విధి నిర్వహణలో మరణించిన ఆర్మడ్ ఫోర్సెస్ ఉద్యోగుల, బి. ఎస్. ఎఫ్. ఉద్యోగుల,

సి.ఆర్. పి. ఎఫ్, ఉద్యోగుల పిల్లలు.

**ప్రాధాన్యత 2:** విధి నిర్వహణలో అంగవైకల్యము పొందిన వారి పిల్లలు, అనారోగ్య కారణాలతో పదవీ విరమణ చేసిన వారి పిల్లలు.

**ప్రాధాన్యత 3:** గాలంటరీ అవార్డులను పొందిన ఆర్మ్ డ్ ఫోర్సెస్ వ్యక్తులు, బి.ఎస్.ఎఫ్, సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల పిల్లలకు ఈ క్రింద సూచించిన క్రమములో ప్రాధాన్యత ఉంటుంది.

**ఎ) ఆర్మ్ డ్ ఫోర్సెస్ వ్యక్తులు**

1. పరమవీరచక్ర
2. అశోకచక్ర
3. సర్వోత్తమ యుద్ధసేవా పతకము
4. మహావీరచక్ర
5. కీర్తిచక్ర
6. ఉత్తమయుద్ధసేవా పతకము
7. వీరచక్ర
8. శౌర్యచక్ర
9. యుద్ధ సేవా పతకము
10. సేనా/నౌసేనా/వాయుసేనా పతకము
11. డిస్పాచెస్ లో పేర్కొనబడినవారు

**బి) బి.ఎస్.ఎఫ / సి.ఆర్.పి.ఎఫ జవాన్లు**

1. పోలీస్, అగ్ని మాపకదళ ప్రెసిడెంట్ గాలంటరీ పతకం
2. ప్రెసిడెంట్స్ పోలీస్ గాలంటరీ పతకము
3. గాలంటరీ పోలీస్ పతకము

**ప్రాధాన్యత 4:** ఇతర ఎక్స్-సర్వీస్ మెన్, బి.ఎస్.ఎఫ్. ఉద్యోగులు, సి.ఆర్.పి.ఎఫ ఉద్యోగుల పిల్లలకు

**నోట్ 1.** ఈ రిజర్వేషన్ సౌకర్యము పొందగోరు వారి తల్లితండ్రులు ఈ రాష్ట్రములో కనీసము 5 సంవత్సరాలు నివాసముండాలి. అట్లు మండల రెవిన్యూ అధికారి ద్వారా నివాస ధృవీకరణ పత్రాన్ని పొంది జతపర్చాలి.

**నోట్ 2.** ఈ కోటా క్రింద దరఖాస్తు చేయు అభ్యర్ధులు ఆ జిల్లా సైనిక సంక్షేమ అధికారి / జిల్లా సైనిక సంక్షేమ బోర్డు నుండి యోగ్యతా పత్రాలను వారి వారి ప్రత్యేక కేటగిరీలలో పొంది అట్టి పత్రాల ఆటేస్టేడ్ కాపీలను దరఖాస్తుకు జతపరచాలి. ఈ దరఖాస్తులు తెలంగాణ సైనిక బోర్డు లేక వారిచే నామినేట్ చేయబడిన వారు పరిశీలిస్తారు. వారిచ్చే తీర్పుకు అభ్యర్ధులు బద్ధులై ఉండాలి.

**నోట్ 3.** పైన పేర్కొన్న 1 నుండి 4ప్రాధాన్యత కేటగిరీలకు సంబంధించని వారికి ఈ రిజర్వేషన్ సౌకర్యము వర్తించదు.

**నోట్ 4.** పైన పేర్కొన్న ప్రాధన్యత క్రమములో ఒక్కొక్క దానికి ఒక్కొక్కరి కంటే ఎక్కువ అభ్యర్ధులున్నపుడు అట్టి అభ్యర్ధుల ఎంపిక TS POLYCET – 2022 ర్యాంకును బట్టి ఉంటుంది.

**8. నేషనల్ కేడట్ కార్ప్స్ (ఎన్.సి.సి) కోటా నుండి ఎంపిక**

**ప్రాధాన్యత 1:** అభ్యర్థులు యూత్ ఫెస్టివల్ లాంటి అంతర్జాతీయ పోటీలలో పాల్గొని, ఎన్.సి.సి. లో 'సి' సర్టిఫికెట్ కలిగియుండాలి.

**ప్రాధాన్యత 2:** అభ్యర్థులు జాతీయ స్థాయి పోటీలైనటువంటి ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడేతో పాటు ఎన్.సి.సి.లో సి,బి,ఎ సర్టిఫికెట్లను కలిగియుండాలి.

**ప్రాధాన్యత 3:** అభ్యర్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని యుండి ఎన్.సి.సి.లో సి,బి,ఎ సర్టిఫికెట్లను కలిగియుండాలి.

**ప్రాధాన్యత 4:** ఎన్.సి.సి.లో సి, బి, ఎ సర్టిఫికెట్లు కలిగి యున్నవారు.

నోట్ : పైన పేర్కొన్న ప్రాధన్యత కేటగిరీలలో ఒక్కొక్క దానికి ఒకరికన్న ఎక్కువ మంది అభ్యర్థులున్నపుడు, TS POLYCET – 2022 ర్యాంకును ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారు.

**9. క్రీడలు కోటా నుండి ఎంపిక:**

తెలంగాణ G.O.Ms. No. 02, dt: 22-09-2020 Department of Youth Advancement, Tourism and Culture (Sports), Government of Telangana ప్రకారం భర్తీ చేయబడును.

**నోట్: 1** ఈ కేటగిరీ క్రింద ప్రవేశం పొందగోరే అభ్యర్థులు వారి అర్హతకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను జతపరచాలి.

**నోట్: 2** పైన పేర్కొన్న ప్రాధన్యత కేటగిరీలలో ఒక్కొక్క దానికి ఒకరికన్న ఎక్కువ మంది అభ్యర్థులున్నపుడు, TS POLYCET – 2022 ర్యాంకును ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారు.

**10. ఫీజులు :-**

**పాలిటెక్నిక్ లలో ప్రవేశార్హత పొందిన వారు ఈ క్రింది విధంగా ఫీజులు చెల్లించాలి.**
**విశ్వవిద్యాలయ ఫండ్ :**

1. ట్యూషన్ ఫీజు రూ. 480/- సెమిష్టరుకు ఒకసారి
2. ప్రవేశరుసుము రూ. 150/- (మొదటి సంవత్సరము మాత్రమే)
3. పరీక్షా ఫీజు రూ. 260/- సెమిష్టరుకు ఒకసారి
4. బదిలీ సర్టిఫికెట్ రూ. 140/-
5. కాండక్ట్ సర్టిఫికెట్ రూ. 140/-
6. బోనఫైడ్ సర్టిఫికెట్ రూ. 140/-
7. డిప్లొమా పాస్ సర్టిఫికెట్ నిమిత్తం సెమిష్టరుకు 240/- రూపాయల చొప్పున చివరి రెండు సెమిష్టర్లకు గాను మొత్తం రూ. 480/- సెమిష్టర్లకు ఫీజుతో వసూలుచేస్తారు.
8. వైద్య రుసుము రూ. 260/- సెమిష్టరుకు ఒకసారి

9. విద్యార్థి ప్రవర్తన మరియు క్రమశిక్షణ నిబంధనల పుస్తకము రూ. 120/-

**విశ్వవిద్యాలయ ఇతర ఫండ్ :**

1. ప్రయోగశాల ధరావత్తు రూ. 250/- పాలిటెక్నిక్ వదిలి పెట్టే సమయంలో వాపసు యివ్వబడును
2. గ్రంథాలయ ధరావత్తు రూ. 210/- పాలిటెక్నిక్ వదిలి పెట్టే సమయంలో వాపసు యివ్వబడును
3. ఆటల ఫీజు రూ. 230/- (సెమిష్టరుకు ఒకసారి)
4. విద్యార్థి కార్యక్రమాలు రూ.740/- (సంవత్సరమునకు)
5. పరీక్షలకు సంబంధించిన రూ.210/- (సెమిష్టరుకు ఒకసారి)
6. విద్యార్థుల సంక్షేమ నిధి రూ.290/- (ప్రవేశ సమయంలో మాత్రమే)
7. పాత విద్యార్థుల నిధి రూ.640/- కోర్స్ చివరి సెమిష్టరుతో కట్టవలసినది
8. భీమా పథకము రూ. 890/- సంవత్సరమునకు (మొదటి సెమిష్టరు ఫీజుతో కలిపి)

**హాస్టలు ఫీజులు :**

పాలిటెక్నిక్ లలో ప్రవేశార్హత పొందిన వారు హాస్టలు నిమిత్తం ఈ క్రింది విధంగా ఫీజులు చెల్లించవలయును.

9. హాస్టలు వసతి రూ.5240/- (చేరునప్పుడు మాత్రమే) ధరావత్తు
10. భోజనమునకు రూ.5240/- (చేరునప్పుడు మాత్రమే) ధరావత్తు
11. హాస్టలు సిబ్బంది ఖర్చులు వగైరా రూ.410/- నెలకొక పర్యాయము
12. గది అద్దె రూ.810/- (సెమిష్టరుకు ఒకసారి)

**ముఖ్యగమనిక:** హాస్టల్ మెస్ బిల్లు ప్రతినెల క్రమము తప్పకుండా చెల్లించవలయును.

**11. కోర్సు కాలపరిమితి** :

* కోర్సు రెండు సంవత్సరములుండును, ప్రతి సంవత్సరంలో రెండు సెమిస్టర్లు ఉండును.
* చదవవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు విశ్వవిద్యాలయము యొక్క అకడమిక్ కౌన్సిలు నిర్ణయించిన విధంగా ఉంటాయి.

**12. ఈ కోర్స్ చదువు మొత్తం తెలుగు మాధ్యమంలో ఉంటుంది.**

**13. హాస్టలు వసతి**

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారు ఎక్కడైతే హాస్టలు వసతి కలదో అక్కడ తప్పనిసరిగా హాస్టలులో ఉండవలెను. బయట వుండదలచినట్లయితే ప్రిన్సిపాల్ గారి వద్ద ముందుగా అనుమతి పొందాలి.

**14. జతపరచవలసిన ధృవ పత్రములు**

ప్రముల నకలు ప్రతులను జతపపేశం కొరకు ఆన్ లైన్ దరఖాస్తు చేయువారు తమ దరఖాస్తుకు ఈ దిగువ తెలుపబడిన ధృవ పత్రర్చాలి.

i) TS POLYCET 2022లో పొందిన Hall Ticket మరియు Rank Card.
ii) ధృవీకరించబడిన పదవతరగతి పాస్ సర్టిఫికెట్ (గ్రేడ్ / మార్కుల ధృవీకరణ పత్రం) కాని, దానితో సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణత ధృవపత్రములను గాని వాటి ప్రతులను గాని జతపర్చాలి.
iii) వెనకబడిన తరగతులు, ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన వారైతే, అందుకు సంబంధించిన సామజిక స్థాయి ధృవీకరణ పత్రం దాఖలు చేయాలి. ఆర్థికంగా బలహీన వర్గానికి చెందిన వారు EWS ధృవీకరణ పత్రం దాఖలు చేయాలి. ఈ కోటాల క్రింద అడ్మిషన్లు పొందినవారిని, తత్సంబంధిత ప్రభుత్వ డైరెక్టరేట్ వారు ధృవీకరించే వరకు ఆయా అభ్యర్థుల సామజిక స్థాయిని తాత్కాలికంగా పరిగణిస్తారు.
iv) బోనఫైడ్ స్టడీ సర్టిఫికెట్
గమనిక : గుర్తింపు పొందిన విద్యా సంస్థలో నిరవధికంగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యా సంస్థల అధిపతుల నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రాన్నే జతపర్చాలి.
పదవతరగతి పాస్ సర్టిఫికెట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రము.
v) పదవ తరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం (Transfer Certificate)
vi) గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినట్టు ధృవపత్రం (ఫారం - A)
vii) ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో
viii) స్వాభావికమైన ప్రతిబంధకము కలవారైతే (PH) ఆ ధృవీకరణ పత్రం
ix) ఎక్స్ సర్వీస్ మెన్ / సర్వీస్ మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం (ఫారం -5/6 )
x) ఎస్.సి.సి. లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం
xi) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)
xii) SBI Collect ద్వారా చెల్లించిన అప్లికేషన్ రుసుము కాపీ.

* **అడ్మిషన్ కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ఒరిజినల్ ధృవ పత్రాలను దాఖలు చేయాలి.**

A. తెలంగాణా పాలీసెట్ 2022లో పొందిన Hall Ticket మరియు Rank Card.
B. చదివిన స్కూల్ నుండి ధృవీకరణ పత్రం
C. పదవ తరగతి చదివిన స్కూల్ నుండి బదిలీ పత్రం (Transfer Certificate)
D. బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (S.S.C.) లేదా దానికి సమానమైన వారు జారీ చేసిన గ్రేడ్ / మార్కుల పత్రం
E. అభ్యర్థులు బి.సి., ఎస్.సి., ఎస్.టి. లేక EWS తరగతులకు చెందిన వారైతే ఆయా సామాజిక స్థాయికి సంబంధించిన ధృవీకరణ పత్రం.
F. స్వాభావికమైన ప్రతిబంధకము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రం.
G. ఎస్.సి.సి. లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం.
H. క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (జిల్లా / రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే) (ఫారం – 1 / 2 / 3 / 4)
I. స్థానికత ధృవీకరణ పత్రం.
J. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినట్టు ధృవపత్రం (ఫారం - A)
K. ఎక్స్ సర్వీస్ మెన్ / సర్వీస్ మెన్ ధృవీకరణ పత్రం (ఫారం -5/6 )

15. ధరఖాస్తు ఫారంను విశ్వవిద్యాలయం వెబ్ సైట్ (http://tsvu.nic.in) నుండి డౌన్ లోడ్ చేసుకొని పూరించిన ఫారంతో పాటు పైన పేర్కొన్న ధృవ పత్రాలతో . రూ. **700**/- (జనరల్ కేటగిరీ మరియు ఇతరులు), రూ. **350**/- (ఎస్.సి., ఎస్.టి. మరియు అంగవైకల్యం కలిగిన అభ్యర్థులు) అప్లికేషను ఫీజు SBI Collect ద్వారా కింద తెల్పిన విధంగా చెల్లించాలి. www.onlinesbi.com — click on state bank collect – online SBI — click check box & proceed — Select "Telangana" in State of Institution; Type of Institution as "Educational Institutions" — Go — Select **PVNR TVU (AC CLAIMS) Rajendranagar** — Submit — Select OTHER fee & Fill the details of applicant — In Remarks write Application fee for Polytechnic — Submit — Pay using credit / debit card / Net banking — After Confirmation take printout — Scan it — Upload on Portal for final confirmation.

16. అభ్యర్థి ఫీజు చెల్లించిన తరువాత, SBI Collect ద్వారా ఫీజు చెల్లించిన కాపీని మరియు SBI Collect Reference Number తప్పనిసరిగా అప్లికేషను లోపల నింపవలయును. నింపని ఎడల అప్లికేషను స్వీకరించబడదు.

17. అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల ధరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.

18. అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లితండ్రులు / సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరి అయినది కాదని గానీ లేక సరికాని సమాచారం అని, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఎడల చెల్లదని నిర్ణయించినట్లయితే అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దు చేస్తారు.

19. ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, భాదించడం వగైరా) నేరము, నిషేదము, దీనికి పాల్పడిన వారు శిక్షార్హులగుదురు. శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేదించడము గాని, తాత్కాలికముగా సంస్థ నుండి గాని, తరగతుల నుండి పంపివేయుట లేక పబ్లిక్ ఆపాలజితో కూడిన జరిమానా గాని ఉండును. స్కాలర్ షిప్, ఇతర వసతులు జారీచేయకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్షా ఫలితములు నిలుపుట, హాస్టలు నుండి గానీ, తాత్కాలికంగా గానీ, శాశ్వతముగా గానీ నిషేదము వంటి శిక్షలు కూడా ఉంటాయి.

20. ప్రకటన (నోటీసు) ఇవ్వకుండా నిబంధనలు, సీట్లు మార్చడం, రద్దు చేసే అధికారం విశ్వవిద్యాలయానికి ఉంది.

21. ప్రస్తుతం వరంగల్ జిల్లా మామునూరు ఉన్నా కళాశాల, ఏదేని ప్రాంతానికి మార్చే అవకాశం ఉంది.

22. డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించటంలో ఈ విశ్వవిద్యాలయం ఎలాంటి హామీ ఇవ్వదు.

23. పశువైద్య డిప్లొమా చదివిన విద్యార్థులు నేరుగా బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ కోర్స్ చదవడానికి అర్హులు కారు కాని తెలంగాణ ప్రభుత్వం 2022-23 సంవత్సరం నుండి పాలిటెక్నిక్ లో ఉతీర్ణులైన విద్యార్థులకు B.A / B.Com / BBA డిగ్రీ ప్రోగ్రాములో Degree online services, Telangana

(DOST) ద్వారా అడ్మిషన్లకు అనుమతించారు. (G.O.Rt.No. 113, Dt: 15-07-2022. Higher Education (CE) department, Government of Telangana).

**24.** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన G.O. లు ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుపబడును.

**రిజిస్ట్రారు**
**ఎస్.టి. వీరోజి రావు**